# DD9 వార్త

తెలుగు దినపత్రిక

గురువారం, అక్టోబర్ 23, 2025

## సదా మీ సేవలో.. మీ ఎమ్మెల్యే

- చర్ల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన స్థానిక ఎమ్మెల్యే: తెల్లం
- నూతనంగా ప్రారంభించిన దంత వైద్య సేవలు వినియోగించుకోవాలని పిలుపు

8 లో





## దేశంలోనే తొలి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ

- యూనివర్సిటీ వీసీ, విద్యాశాఖ సెక్రటరీ యోగితా రాణాతో మంత్రి తుమ్మల భేటీ
- ఆధునిక మౌళిక సదుపాయాలతో ప్రతిష్టాత్మక ప్రణాళిక
- సిఎస్ఆర్ నిధుల సమీకరణకు మంత్రి తుమ్మల కృషి

4 లో






# అంతా మా ఇష్టం

### మణుగూరు అగ్నిమాపక శాఖ నిర్లక్ష్యం

- తనిఖీలకు మంగళం..
- జీ ప్లస్ త్రీ భవనాల్లోనూ కానరాని ఫైర్ సేఫ్టీ?
- జనావాసాల్లో బాణాసంచా సామాగ్రి
- అనుమతులు ఇచ్చి చేతులెత్తేసిన వైనం
- ప్రశ్నిస్తే టాస్క్ ఫోర్స్ వాళ్లకి ఫిర్యాదు చేసుకోవాలంటూ దబాయింపులు



ప్రజల ప్రాణాలను, ఆస్తులను అగ్నిప్రమాదాల నుండి కాపాడడమే అగ్నిమాపక శాఖ ప్రధాన ధ్యేయం. కానీ మణుగూరు ప్రాంతంలో ప్రతి భవనం నిర్మాణానికి ముందు ఫైర్ సేఫ్టీ ప్రమాణాలు తప్పని సరిగా పాటించాల్సి ఉంటుంది. అలా కాకుండా నామమాత్రపు తనిఖీలు చేస్తూ అధికారులు చేతులు దులుపుకుంటున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.. పేట్రోల్ బంకులు, గ్యాస్ గోదాములు, బాణాసంచా దుకాణాలు వంటి ప్రమాదకర ప్రాంతాల్లో ప్రత్యేక ఫైర్ సేఫ్టీ తనిఖీలు జరపాలి. కానీ ఏడుళ్ళ బయ్యారం క్రాస్ రోడ్ లో రోడ్ల పై బాణాసంచా విక్రయాలు జరిగిన అధికారులు మౌన నిద్ర వహించడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అంతేకాక మణుగూరు నేతాజీ సుభాష్ చంద్రబోస్ మైదానంలో ఎటువంటి ప్రమాదం జరగకుండా పండగ వాతావరణం ముగిసింది. కానీ కనీస బాధ్యతగా అధికారులు ఆ ప్రాంతంలో ఫైర్ ఇంజన్ ని ఏర్పాటు చేయక పోవడం ఏమిటనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

2 లో

-మణుగూరు, డిడి9 వార్త

## భజరంగ్ దళ్ కార్యకర్త సోనుపై గన్ ఫైర్

### గోవులను తరలిస్తుండగా వెంబడించి అడ్డగించినందుకే కాల్పులు

2 లో

- పరిస్థితి విషమం,యశోదలో లోచికిత్స
- సంఘటన స్థలానికి చేరుకున్న బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు
- దుర్మార్గమైన చర్య అన్న ఈటెల రాజేందర్
- రేపటి లోగా నిందుతుడను అరెస్ట్ చెయ్యాలని భజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ శివరాములు డిమాండ్
- బాసటగా గా నిలిచిన బీజేవైఎం అధ్యక్షుడు పవన్ రెడ్డి



గోరక్ష చేస్తున్న భజరంగ్ దళ్ కార్యకర్త సోను అలియాస్ ప్రశాంత్ పై కొందరు దుండగులు కాల్పులు జరిపిన సంఘటన మేడ్చల్లో జిల్లాలో చోటుచే సుకుంది. గోశాల నిర్వాహకుడు భజరంగ్ దళ్ కార్యకర్త సోనూసింగ్ అక్రమంగా గోరవాణ జరుగుతున్న విషయం తెలుసుకుని పోలీసులకి సమాచారం అందించాడు. ఈ లోపే గోరవాణా చేస్తున్నటువంటి ఇబ్రహీం అక్కడకి వచ్చాడు.. అతనిని ఆపే ప్రయత్నం చేశాడు.. అతను ఆగకపోయే సరికి వెంబడించి యమ్నాంపేట్ లోని ఓ ప్రైవేట్ పాఠశాల సమీపంలో అడ్డగించాడు. దీంతో ఇబ్రహీం తన వద్ద ఉన్న గన్ తో కాల్పులు జరిపినట్లు తెలిసింది . ఈ ఘటన పట్ల మాజీ మంత్రి, ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు రాష్ట్రంలో చట్టం, శాంతి భద్రతల స్థితి ఎంత దారుణంగా మారిందో చూపిస్తున్నాయని ఆయన విమర్శించారు.

- మేడ్చల్, (డిడి9 వార్త)





## లైవ్ హుడ్ యూనిట్ల ద్వారా రైతులకు ఆర్థిక లాభాలు

- జిల్లా వ్యాప్తంగా మోడల్ యూనిట్లను స్థాపించాలి
- మహిళలు స్వయం సహాయక సంఘాలలో ఉండాలి
- రుణ బకాయిలను ప్రణాళికా బద్ధంగా వసూలు చేయాలి
- సమీక్ష సమావేశంలో కలెక్టర్ జితేష్ వి. పాటిల్

5 లో

## తెలంగాణలో మరిన్ని పెట్టుబడులు పెట్టండి

- దిగ్గజ సంస్థ 'ఒరికా'కు మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానం
- ఆస్ట్రేలియాలో సీఈఓ సంజీవ్ గాంధీతో ప్రత్యేక భేటీ



7 లో

# అంతా మా ఇష్టం

## మణుగూరు అగ్నిమాపక శాఖ నిర్లక్ష్యం



- తనిఖీలకు మంగళం..
- జీ ప్లస్ త్రీ భవనాల్లోనూ కానరాని ఫైర్ సేఫ్టీ?
- జనావాసాల్లో బాణాసంచా సామాగ్రి
- అనుమతులు ఇచ్చి చేతులెత్తేసిన వైనం
- ప్రశ్నిస్తే టాస్క్ ఫోర్స్ వాళ్లకి ఫిర్యాదు చేసుకోవాలంటూ దబాయింపులు

**మణుగూరు, అక్టోబర్ 22, డిడి9 వార్త :** ప్రజల ప్రాణాలను, ఆస్తులను అగ్నిప్రమాదాల నుండి కాపాడడమే అగ్నిమాపక శాఖ ప్రధాన ధ్యేయం. ఈ లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా అగ్నిమాపక శాఖ అధికారులు కట్టుదిట్టమైన విధి విధానాలను అమలు చేస్తున్నారు. చిన్నపాటి ప్రమాదం జరిగినా వెంటనే స్పందించే విధంగా సిబ్బంది రౌండ్ ద క్లాక్ అప్రమత్తంగా ఉంటారు. కానీ మణుగూరు ప్రాంతంలో ప్రతి భవనం నిర్మాణానికి ముందు ఫైర్ సేఫ్టీ ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది. అలా కాకుండా నామమాత్రపు తనిఖీలు చేస్తూ అధికారులు చేతులు దులుపుకుంటున్నారని విమర్శలు వెల్లడవుతున్నాయి. పేట్రోల్ బంకులు, గ్యాస్ గోదాములు, బాణాసంచా దుకాణాలు వంటి ప్రమాదకర ప్రాంతాల్లో ప్రత్యేక ఫైర్ సేఫ్టీ తనిఖీలు జరపాలి. కానీ ఏడుళ్ళ బయ్యారం క్రాస్ రోడ్ లో రోడ్ల పై బాణాసంచా విక్రయాలు జరిగిన అధికారులు మౌన నిద్ర వహించడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అంతేకాక మణుగూరు నేతాజీ సుభాష్ చంద్రబోస్ మైదానంలో ఎటువంటి ప్రమాదం జరగకుండా పండగ వాతావరణం ముగిసింది. కానీ కనీస బాధ్యతగా అధికారులు ఆ ప్రాంతంలో ఫైర్ ఇంజన్ ని ఏర్పాటు చేయకపోవడం ఏమిటనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పండుగ అనంతరం కొందరు వ్యాపారులు మణుగూరు పట్టణంలోని మెయిన్ రోడ్ల ప్రక్కనే గల షాపుల్లో పెద్ద ఎత్తున బాణాసంచా సామాగ్రిని పొందుపరిచారని విశ్వసనీయ సమాచారం. వాటిపై దృష్టి సారించాలని సంబంధిత అధికారిని అడిగితే టాస్కోర్స్ వాళ్ళు చూసుకుంటారని సమాధానం చెప్పారంటే ఎంత నిర్లక్ష్యంగా ఉన్నారో తేటతెల్లమవుతుంది. అదే విధంగా భవన యజమానులు ప్రతి సంవత్సరం ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్ ను నూతనీకరించుకోవాలి. ప్రతి నెలా పాఠశాలలు, కార్యాలయాల్లో ఫైర్ డ్రిల్స్ నిర్వహించి అవగాహన కల్పించాలి. ఒక చిన్ని నిర్లక్ష్యం పెద్ద ప్రమాదానికి దారితీస్తుంది. అనే నినాదంతో ప్రజల్లో జాగృతి పెంచేందుకు ప్రయత్నాలు చేయాలి కానీ ఈ ప్రాంతంలో ఎక్కడ కూడా ప్రజలకు అవగాహన కల్పించిన దాఖలాలు లేవు. రాష్ట్ర ఫైర్ సర్వీసెస్ చట్టం-1999 ప్రకారం, అగ్నిమాపక శాఖకు విస్తృత అధికారాలు కల్పించబడ్డాయి. ఈ చట్టం ప్రకారం ప్రతి భవనం, సంస్థ అగ్నిప్రమాద భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలి. "ఫైర్ సేఫ్టీ లైసెన్స్ లేకుండా ఏ వ్యాపారం చేయకూడదు. అలాగే అనధికార బాణాసంచా గోదాములు, కెమికల్ నిల్వ కేంద్రాల పై కఠిన చర్యలు తీసుకోవాలి. ఇటువంటి బాధ్యత కలిగిన అధికారులు ప్రతి నెల జీతాలు తీసుకుంటూ తనిఖీలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలుస్తోంది.



# భజరంగ్ దళ్ కార్యకర్త సోను పై గన్ ఫైర్

- పరిస్థితి విషమం,యశోదలో లోచికిత్స
- గోవులను తరలిస్తుండగా వెంబడించి అడ్డగించినందుకే కాల్పులు
- సంఘటన స్థలానికి చేరుకున్న బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు
- దుర్మార్గమైన చర్య అన్న ఈటెల రాజేందర్
- రేపటి లోగా నిందుతుడను అరెస్ట్ చెయ్యాలని భజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ శివరాములు డిమాండ్
- బాసటగా గా నిలిచిన బీజేవైఎం అధ్యక్షుడు పవన్ రెడ్డి





**మేడ్చల్, అక్టోబర్ 22 (డిడి9 వార్త):** గోరక్ష చేస్తున్న భజరంగ్ దళ్ కార్యకర్త సోను అలియాస్ ప్రశాంత్ పై కొందరు దుండగులు కాల్పులు జరిపిన సంఘటన మేడ్చల్లో జిల్లాలో చోటుచేసుకుంది వివరాల్లోకి వెళితే మేడ్చల్ జిల్లా రాచకొండ కమిషనరేట్ పోచారం పీఎస్ పరిధిలో కాల్పుల ఘటన చోటుచేసుకుంది. సంఘటన స్థలంలో తెలిసిన వివరాలు ప్రకారం గోశాల నిర్వాహకుడు భజరంగ్ దళ్ కార్యకర్త సోనూసింగ్ గోరవాణ జరుగుతున్న విషయం తెలుసుకుని పోలీసులకి సమాచారం అందించాడు ఈ లోపే గోరవాణా చేస్తున్నటువంటి ఇబ్రహీం అక్కడకి వచ్చాడు అతనిని ఆపే ప్రయత్నం చేసేడు అతను ఆగక పోయేసరికి వెంబడించి యమ్నాంపేట్ లోని ఓ ప్రైవేట్ పాఠశాల సమీపంలో అడ్డగించాడు దీంతో ఇబ్రహీం తన వద్ద ఉన్న గన్ తో కాల్పులు జరిపినట్లు తెలిసింది సోనూ సింగ్ పై జరిగిన కాల్పుల్లో ఛాతీ ఉదరం మధ్యలో కుడివైపు బుల్లెట్లు దూసుకుపోవడంతో తీవ్ర రక్తస్రావం జరిగింది.. విషయం తెలిసిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న మేడ్చల్ జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు పవన్ రెడ్డి మరియు గోరక్ష కార్యకర్తలు హుటాహుటిన కారు లో సమీప మేడిపల్లి లో ఉన్న శ్రీకర హాస్పిటల్ కి తరలించడం జరిగింది సోను పరిస్థితి విషమంగా ఉందన్న వైద్యుల మెరుగైన వైద్యం కోసం సికింద్రాబాద్ యశోద కి తరలించారు. రేపటి లోగా నిందుతుడను అరెస్ట్ చెయ్యాలని భజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ శివరాములు డిమాండ్ చేసారు. సంఘటన స్థలానికి చేరుకున్న బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు పరిస్థితిని సమీక్షించారు.

### *గో సంరక్షకుడిపై కాల్పులు దుర్మార్గమైన చర్య నిజామాబాద్ ఘటనలా విచారణ జరగాలి ఈటెల రాజేందర్*

గో సంరక్షణ చేస్తున్న వ్యక్తిని తుపాకీతో కాల్చిన ఘటన పట్ల మాజీ మంత్రి, ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు రాష్ట్రంలో చట్టం, శాంతి భద్రతల స్థితి ఎంత దారుణంగా మారిందో చూపిస్తున్నాయని ఆయన విమర్శించారు. "నిన్న నిజామాబాద్‌లో జరిగిన ఘటనను పోలి ఇదీ ఒక క్రూరమైన చర్య. గో సంరక్షకుడిపై గన్‌తో కాల్చడం అనేది మానవత్వానికి విరుద్ధం, దుర్మార్గమైన పని" అని ఈటెల పేర్కొన్నారు. ప్రజల ప్రాణ భద్రతకు హామీ ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, కానీ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు. "ప్రతి రోజు నేరాలు, హత్యలు, దోపిడీలు, ఇలాంటి కాల్పులు జరుగుతున్నా లా అండ్ ఆర్డర్‌పై ప్రభుత్వం ఎలాంటి పట్టుదల చూపించడం లేదు. పోలీసులు రాజకీయ ఒత్తిళ్లకు లోనవుతున్నారు" అని విమర్శించారు.







# నిషేదిత గంజాయి రవాణా చేస్తే కఠిన చర్యలు

- **చైతన్యం - డ్రగ్స్ యుద్ధం పై ప్రజలు భాగస్వాములు కావాలి**
- **మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి**

**మణుగూరు, అక్టోబర్ 22, డిడి9 వార్త**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పిలుపు మేరకు నవంబర్ 15వ తేదీ వరకు జిల్లా పోలీసులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చైతన్యండ్రగ్స్ పై యుద్ధం కార్యక్రమాలలో భాగంగా బుధవారం మణుగూరు సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో సురక్షా బస్టాండ్, ఆర్టీసీ బస్సులు, పరిసర ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తులను ఫింగర్ ప్రింట్స్ స్కానర్ ద్వారా తనిఖీ చేశారు. ప్రభుత్వ నిషేదిత గంజాయి వంటి మత్తు పదార్థాల బారిన పడకుండా అక్రమ రవాణాను అడ్డుకోవడంలో భాగంగానే ఈ తనిఖీలు నిర్వహించడం జరిగిందని మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు పోలీసులు చేపడుతున్న ప్రతి కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని కోరారు. గంజాయి అక్రమ రవాణా చేసే వారి సమాచారం అందించి భాద్యత గల పౌరులుగా తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాలని అన్నారు. మత్తుకు బానిసలై యువత తమ భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారని తెలిపారు. ఎవరైనా నిషేదిత గంజాయిని అక్రమంగా రవాణా చేస్తూ గానీ, విక్రయిస్తూ గానీ పట్టుబడితే అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుని, అవసరమైతే ఉన్నతాధికారుల అదేశాలతో పీడి యాక్టులను కూడా నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ తనిఖీలలో ఏడూళ్ల బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు, ఎస్సై నగేష్ సిబ్బంది పాల్గొన్నారు.

# కొమురం భీం 125 జయంతి వేడుకలు

- **మండల ఆదివాసి ప్రజా సంఘాల జేఏసీ**

**మంగపేట, అక్టోబర్ 22(డిడి9వార్త)**

మండలంలో కొమరం భీం 125 జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో నల్లబోయిన లక్ష్మణ్ రావు మాట్లాడుతూ జెల్ జంగిల్ జమీన్ అంటూ భూమికోసం భుక్తి కోసం ఆదివాసుల హక్కులకై పోరాడి అసువులు బాసిన అమర వీరుడు కొమరం భీమ్ జయంతిలు వర్ధంతిలు ప్రతి గూడెం ప్రతి గ్రామాన జరుపుకోవాలని కోరుతూ ఈ కార్యక్రమంలో ఆదివాసి జేఏసీ నాయకులు పాల్గొని కొబ్బరి కాయ కొట్టి జెండా ఎగిరేసిన ఆదివాసి జేఏసీ నాయకులు మద్దల అంజయ్య, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆదివాసి ప్రజా సంఘాల నాయకులు చింత కృష్ణమూర్తి, పొద్దెం మల్లికార్జున్,పొదెం నాగేష్, తాటి నాగరాజు, పూనెం రాములు, కురుసం రమేష్, మహిళ నాయకురాలు,ఇరుప అరుణ, తోలేం సౌమ్య, వాసం అన్నపూర్ణ,పున్నెం ప్రశాంత్, సోయం ఈశ్వరయ్య, పొదెం సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.







# మేడారం మహాజాతర ఏర్పాట్లపై సమీక్షా సమావేశం

**మంగపేట, అక్టోబర్ 22(డిడి9వార్త)**

మేడారం మహాజాతర ఏర్పాట్లపై ఈ రోజు సచివాలయంలో గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ సబ్యసాచి ఘోష్ సమీక్షా సమావేశం నిర్వహించారు.

మేడారం జాతరకి గిరిజన సంక్షేమ శాఖ రూ. 150.00 కోట్లు మంజూరు చేయగా అందులో రూ. 90.00 కోట్లు సివిల్ వర్క్స్ కు, రూ. 60.00 నాన్ సివిల్ వర్క్స్ కు ఉద్దేశించారు.

ఈ సమావేశంలో సివిల్ వర్క్స్ స్టేటస్, నాన్ సివిల్ వర్క్స్ యాక్షన్ ప్లాన్ మీద సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా సబ్యసాచి ఘోష్ ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తో కలిసి మాట్లాడుతూ...

మేడారం జాతర ఏర్పాట్లను మొత్తం 8 జోన్లు, 31 సెక్టార్లుగా విభజించినట్లు తెలిపారు. జోన్-3 జంపన్న వాగు ప్రాంతంగా నిర్ణయించబడింది. జాతర సమయంలో 10 నుండి 12 వేలమంది పోలీసు సిబ్బంది విధుల్లో పాల్గొననున్నారు. ప్రతి జోన్‌కు ఒక జోనల్ ఆఫీసర్ను నియమించ నున్నారు.

24 శాశ్వత టవర్స్, 20 సెల్ఆన్ వీల్స్, 350 వైఫై పాయింట్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు.

కోర్ రూట్లు మరియు పార్కింగ్ ప్రదేశాలను గుర్తించారు. మొత్తం 49 పార్కింగ్ ప్రదేశాలు (1050 ఎకరాలు) గుర్తించబడి, దాదాపు 4.5 నుండి 6 లక్షల వాహనాలు నిలిపే సదుపాయం కల్పించబడుతుంది. ఈ ఏర్పాట్లు నవంబర్ 30 నాటికి పూర్తవుతాయని తెలిపారు.

అటవీ శాఖ ఆధ్వర్యంలో 24+9 ఫారెస్ట్ రోడ్లు (కచ్చా నుండి డబుల్ లేన్) రూపంలో అభివృద్ధి చేస్తున్నారు. వీటిలో భాగంగా వైల్డ్ **లైఫ్ శాంక్చువరీలోని రహదారులు కూడా చేర్చబడ్డాయి.**

ఆర్ & బీ శాఖ ద్వారా 42 కోట్లతో ఆలయం చుట్టూ రహదారులు, మరియు 92 కోట్లతో ప్రధాన రహదారులు నిర్మించబడుతున్నాయి.

జాతర సమయానికి ముందు, మధ్య మరియు తరువాత ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు ప్రత్యేక జాతర సందర్శనలు చేపట్టనున్నట్లు తెలిపారు.

జంపన్న వాగు వద్ద తాత్కాలిక రహదారి కూలిపోయిన కారణంగా మరమ్మత్తు పనులు వేగంగా జరుగుతున్నాయి. 517 బోరుపాయింట్లు/నీటి వనరులు, 250 కిలోమీటర్ల రహదారులపై లైటింగ్ పనులు జరుగుతున్నాయి.

స్థానికుల సహకారంతో 6 స్లాటర్ సెంటర్లు ఏర్పాటు చేయబడ్డాయి. జంపన్న వాగు పునరుద్ధరణ పనులు సాగిస్తున్నట్లు ఇరిగేషన్ శాఖ అధికారులు



తెలిపారు. 9,111 విద్యుత్ స్తంభాలు, 259 ట్రాన్స్ఫార్మర్లు అమర్చే పనులు విద్యుత్ శాఖ చేపట్టింది. జాతర ప్రాంతమంతా ఎండోమెంట్స్ శాఖ ఆధ్వర్యంలో ప్రకాశ ఏర్పాట్లు (ఇల్యూమినేషన్) చేయనున్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి, ప్రపంచ ప్రసిద్ధి గాంచిన మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర విజయవంతంగా జరిగేలా ఏర్పాట్లు పూర్తి చేయాలని సబ్యసాచి ఘోష్ ఆదేశించారు.

ఈ సమావేశంలో లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీజీపీ మహేష్ భగత్, ములుగు, వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు, ములుగు ఎస్పీ, ఐ టి డి ఏ పి ఓ చిత్ర మిశ్రా, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, ఎలక్ట్రిసిటీ సిఎండి వరుణ్ రెడ్డి, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ప్రియాంక, ఇతర సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొని తమ తమ ఇన్పుట్ అందించారు.



# అభివృద్ధి పథంలో మైనార్టీలు ముందుకు సాగాలి

- **జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ చైర్మన్ మహిమూద్ ఖాన్**

**భద్రాచలం, అక్టోబర్ 23, డిడి9 వార్త**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం స్థానిక రాజపేట కాలనీలో బుధవారం భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ చైర్మన్ మహిమూద్ ఖాన్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. రాబోయే ఎన్నికలపై అవగాహన కల్పించేందుకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ మహిమూద్ ఖాన్ మాట్లాడుతూ, ముస్లిం మైనారిటీలు రాజకీయాలలో కలిసికట్టుగా కృషి చేయాలని, స్థానిక సమస్యలపై ముందడుగు వేయాలని, వారి సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. నిరుపేద ముస్లింలకు అందవలసిన ప్రభుత్వ పథకాలు అర్హులైన మైనారిటీలకు అందేలా మండల కమిటీ సభ్యులు కృషి చేయాలని సూచించారు. భద్రాచలం నియోజకవర్గంలోని ముస్లిం మైనారిటీలందరికీ అందుబాటులో ఉంటూ ముందుకు సాగాలని ఆయన కోరారు. నియోజకవర్గంలోని ప్రతి ముస్లిం మైనారిటీ కార్యకర్త కేవలం సభ్యుడుగానే కాకుండా, మైనారిటీ కమ్యూనిటీని కాపాడే సైనికుడిగా మారాలని తెలియజేశారు. రాబోయే రోజులలో మహిళలు కూడా రాజకీయాల్లో చురుకుగా పాల్గొని, మైనార్టీ ముస్లిం మహిళల సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు అధిక ప్రాధాన్యతనిస్తూ, 'మహిళా శక్తి'గా కీర్తిస్తూ మైనార్టీలకు పెద్దపీట వేశారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఒంటరి, వితంతు మహిళల కొరకు పలు చేయూత కార్యక్రమాలు అందిస్తుందని, ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని మహిళలు ముందడుగు వేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ గౌరవ అధ్యక్షులు ఎస్కే ఉస్మాన్, అధ్యక్షులు అలీమ్, కార్యదర్శి ఎస్కే.ఖాశీంపాష, ఉపాధ్యక్షులు ఎండి అలీ, సహాయ కార్యదర్శి ఎస్కే సైరుద్దీన్, ఎండి.యాకుబ్, సీనియర్ నాయకులు ఎస్కే మస్తాన్ వలి, సయ్యద్ యాకూబ్ పాషా, షేక్ తాజు, మహిళా కార్యకర్తలు సయ్యద్ నసీమా, షేక్ ముంతాజ్, సయ్యద్ నౌషా, షేక్ సాహెరా, షేక్ రిజ్వానా, ఎస్ కే నజీమా తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం

- **చెక్ పోస్ట్ మూసివేయాలంటూ ఆదేశాలు..**
- **చెక్ పోస్ట్ సామాగ్రిని డిటిఓ కార్యాలయానికి తరలింపు..**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, అక్టోబర్ 22, డీడీ9 వార్త**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రవాణా శాఖకు సంబంధించిన అన్ని చెక్ పోస్టులను తక్షణమే మూసివేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. సీఎం ఆదేశాల మేరకు రవాణా కమిషనర్ డీటీఓలకు ఆదేశాలు విడుదల చేశారు.

రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా రవాణా అధికారులు (డీటీఓ) స్వయంగా చెక్ పోస్టుల వద్ద ప్రస్తుతం ఉన్న బోర్డులను, బారికేడ్లను తొలగించే కార్యక్రమాన్ని పర్యవేక్షించి, చెక్ పోస్టులు మూసి వేయబడినట్టుగా కొత్త బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశాల్లో భాగంగా పాల్వంచ, అశ్వరావుపేట మనకి కేంద్రాలను మూసివేశారు. చెక్ పోస్టుల వద్ద విధుల్లో సిబ్బంది ఎవరూ లేకుండా తక్షణమే ఉపసంహరించాలని ఆదేశించారు. ఈ తొలగింపు ప్రక్రియను మొత్తం వీడియో తీసి దాన్ని భద్రపరచాలని చెప్పారు. చెక్ పోస్టుల వద్ద ఉన్న రికార్డులు, ఫర్నీచర్, ఇతర సామగ్రి, కంప్యూటర్లు, ఇతర వస్తువులను తక్షణం డీటీఓ కార్యాలయాలకు తరలించాలని, అలాగే పరిపాలనకు సంబంధించిన రికార్డులు, క్యాష్ బుక్స్, రిసిప్టులు, చాలాన్లను అన్నింటినీ డీటీవో కార్యాలయంలో భద్రపరచాలని ఆదేశించారు.

ఇంతకాలం చెక్ పోస్టులు నిర్వహించిన స్థలాల్లో వాహనాల రాకపోకలకు ఎలాంటి అడ్డంకులు లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టంగా పేర్కొన్నారు. చెక్ పోస్టులను మూసివేసినట్టుగా, సిబ్బందిని రీడిప్లాయ్ చేసినట్టు, రికార్డులను భద్రపరిచిన విషయాలన్నింటిపైనా బుధవారం సాయంత్రం 5 గంటలలోపు నివేదిక అందించాలని డీటీఓలను ఆదేశిస్తూ రవాణా శాఖ కమిషనర్ అందజేసినట్లు సమాచారం.




# దేశంలోనే తొలి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ

- **యూనివర్సిటీ వీసీ, విద్యాశాఖ సెక్రటరీ యోగితా రాణాతో మంత్రి తుమ్మల భేటీ**
- **ఆధునిక మౌళిక సదుపాయాలతో ప్రతిష్టాత్మక ప్రణాళిక**
- **సిఎస్ఆర్ నిధుల సమీకరణకు మంత్రి తుమ్మల కృషి**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, అక్టోబర్ 22, డిడి9 వార్త**

దేశంలోనే తొలి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీని కొత్తగూడెంలో అత్యాధునిక వసతులతో నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్ఠమైన ప్రణాళికను సిద్ధం చేస్తోంది. ఈ నేపథ్యంలో విద్యాశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం సెక్రటేరియట్‌లో ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్, విద్యాశాఖ సెక్రటరీ యోగితా రాణాతో సమావేశమయ్యారు.యూనివర్సిటీ నిర్మాణ ప్రగతి పై చర్చించి, అవసరమైన సూచనలు చేశారు.

**ప్రపంచంలో రెండో ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ కొత్తగూడెంలో**

మంత్రి తుమ్మల మాట్లాడుతూ కొత్తగూడంలోని మైనింగ్ కళాశాలను ఎర్త్ సైన్స్ యూనివర్సిటీగా మార్చుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం దేశ విద్యా చరిత్రలో మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. ఇది భారతదేశంలో తొలి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ కాగా, ప్రపంచంలో రెండోది మాత్రమేనని ఆయన పేర్కొన్నారు. ప్రతిష్ఠాత్మక ఈ విద్యాసంస్థకు మాజీ ప్రధాని, ఆర్థికవేత్త డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరు ఇవ్వడం ద్వారా తెలంగాణ ప్రభుత్వం గౌరవప్రదమైన నిర్ణయం తీసుకున్నదని తెలిపారు.

**ఆధునిక సదుపాయాలు కలిగిన క్యాంపస్ కావాలి**

యూనివర్సిటీని అన్ని రకాల ఆధునిక మౌళిక సదుపాయాలతో, భవిష్యత్ తరాలకు అనుగుణంగా రూపొందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. విద్యార్థులు, అధ్యాపకులు సౌకర్యవంతమైన వాతావరణంలో నేర్చుకునేలా తరగతి గదులు, హాస్టళ్లు, గ్రంథాలయాలు, ప్రయోగశాలలు నిర్మించాలన్నారు. యూనివర్సిటీ భవన నిర్మాణ రూపకల్పనను దేశంలోని అగ్రశ్రేణి ఆర్కిటెక్ట్‌ల ద్వారా రూపొందించి, అంతర్జాతీయ ప్రమాణాలకు తగిన మోడల్‌గా తీర్చిదిద్దాలని సూచించారు.



**వచ్చే ఏడాది నుండి పీహెచ్డీ కోర్సులు**

ప్రస్తుతం ఉన్న మైనింగ్ యూనివర్సిటీలో అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులు కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచే పీహెచ్డీ కోర్సులు ప్రారంభించాలనే ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ తో చర్చలు జరిపి అవసరమైన అనుమతులు తీసుకోవాలని ఆదేశించారు. ఈ యూనివర్సిటీ నుంచి భవిష్యత్ భూశాస్త్రవేత్తలు, ఖనిజ నిపుణులు, పర్యావరణ శాస్త్రవేత్తలు దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తారు. అని తుమ్మల విశ్వాసం వ్యక్తం చేశారు.

**సిఎస్ఆర్ నిధులతో ప్రాజెక్ట్ ముందుకు**

ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ నిర్మాణానికి అవసరమైన భారీ నిధుల సమీకరణ కోసం ఎన్ఎండీసీ సింగరేణి, కోల్ ఇండియా సంస్థల ప్రతినిధులతో ఇప్పటికే చర్చించినట్లు మంత్రి తెలిపారు. వారి సిఎస్ఆర్ ఫండ్ ద్వారా యూనివర్సిటీకి నిధులు మంజూరు చేసేలా సమన్వయం జరుగుతోందన్నారు. వచ్చే వారంలో ముఖ్యమంత్రిని కలిసి యూనివర్సిటీ నిర్మాణ ప్రణాళిక, నిధుల అంశాలపై తుది నిర్ణయం తీసుకోనున్నట్లు వెల్లడించారు. అప్పటివరకు ఆర్కిటెక్ట్ డిజైన్‌లు, ఖర్చు అంచనాలు సిద్ధం చేయాలని" అధికారులను ఆదేశించారు.

**300 ఎకరాల్లో భవిష్యత్ శాస్త్రవేత్తల కేంద్రం**

కొత్తగూడంలో 300 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించబోయే ఈ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ, విద్యా-ఉపాధి రంగాల్లో నూతన దిశగా మారనుందని తుమ్మల అన్నారు. ఈ యూనివర్సిటీ తెలంగాణ విద్యా రంగాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్తుంది. ఇక్కడి నుంచి వేలాది మంది యువ శాస్త్రవేత్తలు తయారవుతారు. ఇది తెలంగాణకు గర్వకారణం అవుతుంది" అని మంత్రి అభిప్రాయపడ్డారు.

**తెలంగాణ విద్యా రంగంలో నూతన యుగానికి నాంది**

ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ స్థాపనతో తెలంగాణ విద్యా రంగం కొత్త మైలురాయిని అధిగమిస్తుందని మంత్రి పేర్కొన్నారు. "భూశాస్త్రం, పర్యావరణం, ఖనిజ సంపదల వినియోగం, వాతావరణ మార్పులపై పరిశోధనలో ఈ యూనివర్సిటీ ప్రముఖ కేంద్రంగా నిలుస్తుంది.మన భవిష్యత్ తరాలు ప్రకృతి వనరులను సంరక్షించేందుకు శాస్త్రీయ దృష్టికోణాన్ని అలవరుచుకుంటాయని తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు.

# కొమురం భీం స్ఫూర్తితో ఉద్యమించాలి

- ఘనంగా 124 వ జయంతి వేడుకలు నిర్వహించిన ఆదివాసి నాయకులు.

**అక్టోబర్ (తాడ్వాయి డీడీ9 వార్త22):-**



కొమరం భీమ్ 124వ జయంతి సందర్భంగా మేడారం లో మ్యూజియం లోని కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఆదివాసి సంఘాల నాయకులు... అనంతరం ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు మోకాళ్ళ వెంకటేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆదివాసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొప్పుల రవి మాట్లాడుతూ .. కొమురం భీం 124 వ , జయంతి సమావేశం జరపడం అంటే ఆయన ఆశయాలను కొనసాగించాలని ఆయన 2210 1901 ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జోడేఘాట్ ప్రాంతంలో జన్మించాడు గోండు తెగకు చెందిన కొమరం భీమ్ జల్ జంగల్ జమీన్ నినాదంతో ఆదివాసీల హక్కుల కోసం పోరాడారు అని అన్నారు, జోడేఘాట్ ప్రాంతంలో ఆయన ఉద్యమానికి కేంద్రంగా ఉండేది అతని పోరాటం నిజం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన గోండు వీరుడు నాయకుడు స్ఫూర్తితో భవిష్యత్తు ఉద్యమించాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. పోరాటం లక్ష్యం 1930 కాలంలో హైదరాబాద్ నిజాం పాలన ఉన్న భూస్వాములు బ్రిటిష్ పాలన ను ఎదుర్కొన్న అటవీ హక్కుల భూమి హక్కుల వంటి అనేక సమస్యలను అధ్యయనం చేసి పోరాడిన ధీరుడు అని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు 1940 సంవత్సరంలో జోడేఘాటు ప్రాంతంలో అతి దారుణంగా బ్రిటిష్ ప్రభుత్వం కాల్చి చంపిన గోండు వీరుడి యొక్క స్ఫూర్తితో అనేక హక్కులు సాధించడం జరిగిందని అన్నారు ఈనాడు అనేక పాలక ప్రభుత్వాలు ఆదివాసి హక్కులను చట్టాలను కాలరాస్తున్నాయని , ఆదివాసి హక్కుల చట్టాలు జోలికొస్తే ఊరుకునేది లేదని ఈ సందర్భంగా హెచ్చరిక చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి జీవో నెంబర్ 3 ని పునరుద్ధరణ చేసి చట్ట రూపకల్పన చేయాలని డిమాండ్ చేశారు.

అదేవిధంగా ఆదివాసి ప్రాంతాల్లో తరతరాలుగా సాగు చేస్తున్న భూములకు అటవీ హక్కుల గుర్తింపు చట్టం 2006 ప్రకారం హక్కు పత్రాలు ఇవ్వాలని ఇచ్చినవారికి విద్యుత్ సోలార్ సౌకర్యం కల్పించి ఆదివాసి రైతులను ఆదుకోవాలని అన్నారు, ఆదివాసుల పైన ఫారెస్ట్ అధికారులు దాడులు ఆపాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు, ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న బ్యాక్లాగ్ పోస్టులు అన్ని ఆదివాసీల తోటే నింపాలని ఏజెన్సీ స్పెషల్ డిఎస్సి నిర్వహించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు లేదంటే రానున్న కాలంలో ఆదివాసీలందరినీ ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడుతామని ఈ సందర్భంగా హెచ్చరిక చేశారు.

ఈ కార్యక్రమంలో వారు వివిధ గ్రామాల గ్రామ కమిటీ అధ్యక్షులు , సిద్దబోయిన భోజరావు , కుర్సం రవి, చర్ప దిగంబర్ , సమ్మక్క పూజారి సిద్ద బోయిన స్వామి , సమ్మక్క పూజారి సిద్ద బోయిన అరుణ్ ,సమ్మక్క పూజారి రానా రమేష్,అర్జున్ పిరీల వినోద్ , సొలం లవ కుమార్, చర్ప రవీందర్ నేతాజీ ఆలం శ్రీనివాస్, వట్టం సురేష్, సమ్మారావు ప్రవీణ్ గొంది సాంబ శివరాజు, మండలంలో తుడుం దెబ్బ గ్రామ కమిటీ అధ్యక్షులు మరియు నాయకులు 40 మంది ,తదితరులు పాల్గొన్నారు.

# లైవ్‌హుడ్ యూనిట్ల ద్వారా రైతులకు ఆర్థిక లాభాలు

- జిల్లా వ్యాప్తంగా మోడల్ యూనిట్లను స్థాపించాలి
- మహిళలు స్వయం సహాయక సంఘాలలో ఉండాలి
- రుణ బకాయిలను ప్రణాళికా బద్ధంగా వసూలు చేయాలి
- సమీక్ష సమావేశంలో కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, అక్టోబర్ 22, డిడి9 వార్త**



జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధ్యక్షతన బుధవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరం లో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ఏపీఎంలు, సీసీల తో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా, నాన్ పర్ఫామెన్స్ రుణాలు, లైవ్‌హుడ్ యూనిట్ల ఏర్పాటు, చేపల పెంపకం, కౌజు పిట్టల పెంపకం, మేకల పెంపకం, నాటు కోళ్ల పెంపకం, మహిళా సమాఖ్య గ్రూపుల ఏర్పాటు వెదురు సాగు వంటి ప్రధాన అంశాలపై సమగ్ర చర్చ జరిపారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని రుణ బకాయిలను ప్రణాళికా బద్ధంగా వసూలు చేయడం అత్యవసరం అని పేర్కొన్నారు. ప్రతి మండలంలో రుణాల స్థితి, ఏ ఊరిలో ఎక్కువ బకాయిలు ఉన్నాయో గుర్తించి, వివిధ నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. రుణాల వసూళ్ల కోసం వారికి చివరి అవకాశంగా యూనిట్లను స్థాపించి, సంబంధిత యూనిట్ల ద్వారా వచ్చే ఆదాయాన్ని రుణ రికవరీకి ఉపయోగించడానికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించమని సూచించారు. జిల్లా వ్యాప్తంగా లైవ్‌హుడ్ యూనిట్లను ఏర్పాటు చేయాలని, వాటి కోసం అవసరమైన స్థలాలను గుర్తించమని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ సూచించిన విధంగా, చేపల పెంపకం, కౌజు పిట్టల పెంపకం, మేకల పెంపకం, నాటు కోళ్ల పెంపకం వంటి యూనిట్లను ఒకే షెడ్‌లో నిర్వహించడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు. సమగ్రత వ్యవసాయం ద్వారా, రైతులు స్వయం సహాయక సంఘాలు అధిక ఆర్థిక లాభాలను పొందగలవని ఆయన స్పష్టం చేశారు. రాబోయే 15 రోజులలో మొదటి ఐదు రోజుల్లో జిల్లా స్థాయిలో ఒక మోడల్ యూనిట్‌ను, తరువాతి ఐదు రోజుల్లో ప్రతి ఏపిఎం లు మండలంలో ఒక యూనిట్‌ను, చివరి ఐదు రోజుల్లో ప్రతి సీసీలలు మోడల్ యూనిట్లను స్థాపించమని కలెక్టర్ ఆదేశించారు. ఈ విధంగా, అన్ని మండలాల్లో సమానమైన అభివృద్ధి, సమగ్రత వ్యవసాయ విధానాల ప్రాథమిక నమూనాలు రూపొందించబడతాయి. అక్టోబర్ మాసం చివరి నాటికి జిల్లా వ్యాప్తంగా 100 కొర్రమీను చేపల పెంపకం యూనిట్ల స్థాపనకు మహిళా సమాఖ్య గ్రూపులను గుర్తించి వారికి రుణ సహాయం కల్పించేందుకుగాను అవసరమైన అన్ని పత్రాలను బ్యాంకులకు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. చేపల పెంపకం యూనిట్ల స్థాపనకు 4.50 లక్షల రూపాయల ఖర్చు అవుతుందని చేపల పెంపకంతో పాటు కౌజు పిట్టలు నాటు కోళ్లు, మేకల పెంపకం చేపట్టడం ద్వారా అధిక లాభాలు గరించవచ్చని ప్రణాళికా బద్ధంగా వివరించారు. మహిళా సమాఖ్య సంఘాల కొత్త గ్రూపుల ఏర్పాటుకు అవసరమైన అన్ని చర్యలు త్వరితంగా చేపట్టాలని కలెక్టర్ సూచించారు. కిషోర్ బాలికలు నుండి పెద్ద మహిళల వరకు ప్రతి ఒక్కరు స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉండేలా చూడాలని, మహిళలకు సంబంధించిన సమస్యలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించమని ఆదేశించారు. సంఘాలలో గ్రూపు సభ్యులుగా ఉండటం వల్ల కలిగే ప్రయోజనాలను మహిళలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, లీడ్ బ్యాంకు మేనేజర్ రామిరెడ్డి జిల్లావ్యాప్తంగా ఉన్న సర్ప్ ఏపీఎంలు, క్లస్టర్ కోఆర్డినేటర్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# చదువుల తల్లి నలజాల లిఖితకు పట్టణ ఎస్సైలు, వ్యాపారస్తుల చేయూత

- బీటెక్ ఉచిత సీటు సాధించిన విద్యార్థినికి ల్యాప్‌టాప్ బహూకరణ

**భద్రాచలం, అక్టోబర్ 22 (డిడి9 వార్త)**

భద్రాచలం పట్టణానికి చెందిన పేద విద్యార్థిని, ప్రతిభావంతురాలు అయిన నలజాల లిఖితకు పట్టణ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్లు ,, స్థానిక ప్రముఖులు తమ ఉదారతను చాటుకుంటూ ల్యాప్‌టాప్‌ను బహూకరించారు. కేఎల్ఆర్ కాలేజీలో బీటెక్ మొదటి సంవత్సరంలో ఉచితంగా సీటు సాధించిన లిఖితకు ఈ ప్రోత్సాహం లభించింది.

స్థానిక రామాలయం టెంపుల్ షాపింగ్ కాంప్లెక్స్‌లో నివాసం ఉంటున్న నలజాల శ్రీను కుమార్తె అయిన లిఖిత విద్యాభ్యాసానికి చేయూత అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణ ఎస్సైలు సతీష్, శ్యామ్ గార్ల ఆధ్వర్యంలో టెంపుల్ వర్తక సంఘ సభ్యులు ధనకొండ రాఘవయ్య, ఆయన సతీమణి వెంకట దుర్గా, ధనకొండ ప్రసన్న కుమార్, మహ్మద్ జిందా, పుల్లగిరి నాగేంద్ర బాబు గార్ల చేతుల మీదుగా లిఖితకు ల్యాప్‌టాప్‌ను అందజేశారు.

ఈ సందర్భంగా ఎస్సైలు, వర్తక సంఘ సభ్యులు మాట్లాడుతూ, ప్రతిభ కలిగిన పేద విద్యార్థులను ప్రోత్సహించడం తమ సామాజిక బాధ్యతగా భావిస్తున్నామని, లిఖిత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. తమ కుమార్తెకు ఉన్నత విద్యలో ఉపయోగపడే విధంగా ల్యాప్‌టాప్‌ను అందజేసిన పట్టణ ఎస్సైలకు మరియు వర్తక ప్రముఖులకు నలజాల లిఖిత కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సహాయం లిఖిత చదువులకు ఎంతో ఉపకరిస్తుందని వారు పేర్కొన్నారు



# హైదర్‌నగర్‌లో అయ్యప్పలకు అన్న సమారాధన ప్రారంభం

**కూకట్ పల్లి, అక్టోబర్ 22,(డిడి 9 వార్త):**

హైదర్‌నగర్ డివిజన్‌లోని సెవెన్ హిల్స్ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో అయ్యప్ప భక్తుల కోసం అన్న సమారాధన కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శ్రీ నార్నె శ్రీనివాసరావు పాల్గొని, గత మూడు సంవత్సరాలుగా కొనసాగుతున్న ఈ సేవా కార్యక్రమం ఈ సంవత్సరం కూడా డిసెంబర్ 4 వరకు దాతల సహకారంతో కొనసాగుతుందని తెలిపారు. అయ్యప్ప దీక్షాధారులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని అయ్యప్ప స్వామి కృపకు పాత్రులు కావాలని ఆయన ఆకాంక్షించారు.





# కాకతీయుల కళా వైభవంకు నిలువెత్తు నిదర్శనం రామప్ప

- **ఉత్తరప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ అరవింద్ కుమార్ , పంజాబ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ విశ్వజిత్ ఖన్నా.**

**మంగపేట, అక్టోబర్ 22(డిడి9వార్త)**

వరంగల్ కాకతీయుల కళా సంపదను వీక్షంచడానికి రెండు రోజుల పర్యటనలో భాగంగా బుధవారం ఉత్తరప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ అరవింద్ కుమార్ దంపతులు ,పంజాబ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ విశ్వజిత్ ఖన్నా దంపతులు హన్మకొండ , నక్కలగుట్టలోని హరిత కాకతీయ హోటల్ కు విచ్చేసినారు . ముందుగా వారికి ఎన్పీడీసీఎల్ డైరెక్టర్ ఆపరేషన్ట్ . మధుసూదన్ పుష్పగుచ్చముతో ఆహ్వానం పలికారు . అనంతరం ములుగు జిల్లాలోని వెంకటపురంలోని పాలంపేట గ్రామములోని రామప్ప దేవాలయాన్ని ఉత్తరప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ అరవింద్ కుమార్ దంపతులు , పంజాబ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ విశ్వజిత్ ఖన్నా దంపతులు సందర్శించారు . ముందుగా రామలింగేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం పూజారులు వారిచే రామలింగేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు . అనంతరం గైడ్ రామప్ప చరిత్రను వివరించారు . చైర్మన్ ఇరువురు మాట్లాడుతూ చా రిత్రక, సంస్కృతి సంప్రదాయాలు అలనాటి వైభవాన్ని కళాత్మక శిల్పాలతో కళ్లకు కట్టినట్లు నిర్మించారని అన్నారు . ఈ అద్భుత కట్టడానికి యునెస్కో గౌరవం దక్కిందని ఈ సందర్భంగా తెలిపారు . రాతిపై చెక్కిన ఇక్కడి శిల్పాల్లో జీవకళ ఉట్టిపడుతోందని పేర్కొన్నారు . సంస్కృతి, సంప్రదాయాలు, జీవన విధానం, సాంకేతిక పరిజ్ఞానం ఇతిహాసాలు చరిత్ర ఇలా ఎన్నో అంశాలు ఇమిడి ఉన్నాయని చెప్పారు. జీవకళ ఉట్టిపడే ఇక్కడి శిల్పకళాకృతుల సౌందర్యానికి మంత్రముగ్ధులు కావాల్సిందే అని కితాబు నిచ్చారు . రాతి స్తంభాలకు సన్నని ధారం, వెంట్రుక పట్టే రంధ్రాలు ఉండటం విశేషమని అన్నారు . ఆలయం అంతా చీకటిగా ఉన్నా గర్భగుడిలోని రామశింగేశ్వరుడి (శివలింగం) వద్ద వెలుతురు ఉంటుందని గైడ్ వివరించారని చెప్పారు . రామప్ప చెరువులో బోటులో విహరిస్తూ ప్రకృతి అందాలను ఆస్వాదించారు. ఈ కార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ డి .ఈ లు సదానందం , భాస్కర్, ఏ ఎస్ కళ్యాణ్ శేఖర్ ,భాస్కర్ పాల్గొన్నారు .











# బ్యాంకుల్లో భద్రతా ఏర్పాట్లు పరిశీలించిన సీఐ ఇంద్రసేనారెడ్డి

- **ఎస్బిఐ, యూనియన్, హెచ్డీఎఫ్సీ బ్యాంకుల్లో సీఐ ఇంద్రసేనారెడ్డి బద్రతా సమీక్ష**

**పెద్దపల్లి, అక్టోబర్ 22 (డీడీ9 వార్త):**

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు భద్రతా చర్యల్లో భాగంగా గోదావరిఖని వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి మంగళవారం పరిధిలోని బ్యాంకుల్లో తనిఖీలు నిర్వహించారు. వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌కు సమీపంలోని ఎస్‌బీఐ బ్యాంక్, న్యూ అశోక్ థియేటర్ పక్కన ఉన్న యూనియన్ బ్యాంక్, మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా ఉన్న హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ లలో సీసీ కెమెరాలు, భద్రతా వ్యవస్థలు, సెక్యూరిటీ గార్డుల డ్యూటీలను పరిశీలించారు. అదేవిధంగా వన్‌టౌన్ ఎస్ఐ రమేష్ పరిధిలోని ఇతర ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులు, ఏటీఎంల వద్ద భద్రతా చర్యలను పరిశీలించారు.

**ఈ సందర్భంగా సీఐ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ...**

బ్యాంకుల్లో సీసీ టీవీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసి, మొత్తం ఆవరణ కవర్ అయ్యేలా ఉండాలని సూచించారు. స్ట్రాంగ్‌రూమ్, లైటింగ్, సెక్యూరిటీ గార్డుల వ్యవస్థ పటిష్టంగా ఉండాలని సూచించారు. కస్టమర్లు బ్యాంక్‌లో ఎక్కువ సమయం గడపడం లేదా అనుమానాస్పదంగా ప్రవర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, బ్యాంకు నుంచి డబ్బులు డ్రా చేసుకునే కస్టమర్లు జాగ్రత్తగా వ్యవహరించాలని, వారికి అవగాహన కల్పించాల్సిన బాధ్యత బ్యాంకు అధికారులదేనని సీఐ పేర్కొన్నారు.

# గోదావరిఖని పోలీసుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

- **సమాజాభివృద్ధికి, నేర నియంత్రణకు యువత ముందుకు రావాలి – సీపీ అంబర్ కిషోర్ ఝా**

**పెద్దపల్లి, అక్టోబర్ 22 (డీడీ9 వార్త):**





పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో సోమవారం భారీ రక్తదాన శిబిరం జరిగింది. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపీఎస్, పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, ఏసీపీ మడత రమేష్ లు శిబిరాన్ని ప్రారంభించి రక్తదాతలను అభినందించారు. ఈ కార్యక్రమం వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రామగుండం సీఐ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగింది.

**సీపీ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ...**

రక్తం అనేది ప్రాణాలను కాపాడే విలువైన వరం. పోలీసు వారోత్సవాల్లో భాగంగా ప్రజలతో మమకారాన్ని పెంపొందించడానికి ఇలాంటి రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నాం. పోలీస్ విధులు కేవలం చట్టం అమలుకే కాకుండా, సమాజ సేవకు కూడా ప్రతీక” అన్నారు.

**యువతను ఉద్దేశిస్తూ...**

పోలీసులతో కలిసి శాంతిభద్రతల పరిరక్షణలో భాగస్వామ్యం అవ్వాలి. సమాజ అభివృద్ధి, నేరాల నియంత్రణలో యువత ముందుండాలి. పోలీస్ అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని బాధ్యతగా వ్యవహరించాలి, అని సూచించారు. ఈ సందర్భంగా డీసీపీ కరుణాకర్, ఏసీపీ మడత రమేష్, సీఐలు ఇంద్రసేనారెడ్డి, రవీందర్, ఎస్సైలు రమేష్, సంధ్యారాణి, పోలీసులు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేశారు. సేకరించిన రక్తాన్ని మంచిర్యాల జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ ద్వారా తలసేమియా రోగులకు అందించనున్నారు.

# సింగరేణిలో కార్మికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న డాక్టర్లు!!

- **వైద్యుల నిర్లక్ష్యానికి గర్భంలోనే పసి ప్రాణం బలి**
- **యాజమాన్యం తగు చర్యలు తీసుకోవాలి: ఎఐటియుసి నాయకులు**

**పెద్దపల్లి, అక్టోబర్ 22 (డీడీ9 వార్త):**

సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) నాయకులు ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచ్ కార్యదర్శి ఆరెల్లి పోషం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గోదావరిఖని ఏరియా హాస్పిటల్ లో గర్భిణీ సకాలంలో సరైన వైద్యం అందక గర్భంలో శిశువు మృతి చెందడం వైద్యుల నిర్లక్ష్యానికి తారకమని వారు మండిపడ్డారు. వారు బుధవారం జరిగిన ఎఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ, లక్షలాది రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసిన వైద్య పరికరాలు మూలన పడి ఉన్నాయి. అయినా నిపుణులను నియమించకపోవడం సింగరేణి యాజమాన్య నిర్లక్ష్యానికి నిదర్శనం అని విమర్శించారు. సింగరేణి కార్మికులు కష్టపడి బొగ్గు ఉత్పత్తి చేసి లాభాలు తెస్తే, ఆ లాభాలను కార్మికుల సంక్షేమానికి కాకుండా ప్రభుత్వానికి మళ్లించడం అన్యాయం అని అన్నారు. గర్భిణీకి స్కానింగ్ వంటి వైద్య పరీక్షలు ఏరియా హాస్పిటల్‌లోనే చేయగలిగే పరిస్థితి ఉన్నప్పటికీ, వైద్యుల నిర్లక్ష్యంతో ప్రైవేట్ స్కానింగ్ సెంటర్లకు పంపడం వలన ఈ ఘటన చోటు చేసుకుందని వారు ఆరోపించారు. వైద్యుల అలసత్వం వల్ల పేషెంట్లు ప్రాణాలు కోల్పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా యాజమాన్యం గోదావరిఖని ఏరియా హాస్పిటల్







గైనకాలజిస్ట్, సంబంధిత డాక్టర్‌లపై కఠిన చర్యలు తీసుకోవాలి, అని వారు డిమాండ్ చేశారు.అదే సమయంలో, నిపుణులను నియమించి, వైద్య పరికరాలు సద్వినియోగం అయ్యేలా చర్యలు తీసుకోవాలి అని యాజమాన్యాన్ని కోరారు. ఈ సమావేశంలో ఏఐటియుసి నాయకులు దాసరి శ్రీనివాస్, అటికేటి రాజు, బి. సంతోష్ రెడ్డి, నందిని నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో మరిన్ని పెట్టుబడులు పెట్టండి





- **దిగ్గజ సంస్థ 'ఒరికా'కు మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానం**
- **ఆస్ట్రేలియాలో సీఈఓ సంజీవ్ గాంధీతో ప్రత్యేక భేటీ**

**పెద్దపల్లి, అక్టోబర్ 22 (డీడీ9 వార్త):**

దేశంలో పారిశ్రామిక అభివృద్ధి విషయంలో ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలుస్తున్న తెలంగాణలో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని ఆస్ట్రేలియా ప్రధాన కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న దిగ్గజ సంస్థ 'ఒరికా' ప్రతినిధులను మంత్రి శ్రీధర్ బాబు కోరారు. ఆయన ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా బుధవారం మెల్‌బోర్న్‌లో 'ఒరికా' సీఈఓ, ఎండీ సంజీవ్ గాంధీతో పాటు ఇతర ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. పారిశ్రామిక పేలుడు పదార్థాల తయారీ, మైనింగ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ తదితర రంగాల్లో అంతర్జాతీయంగా అగ్రగామిగా ఉన్న ఆ సంస్థతో తెలంగాణలో ప్రస్తుత కార్యకలాపాలు, భవిష్యత్తు విస్తరణ ప్రణాళికలపై విస్తృతంగా చర్చించారు.

**మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ...**

ఇన్నోవేషన్, టెక్నాలజీ హబ్‌లను ఏర్పాటు చేసేందుకు అంతర్జాతీయ దిగ్గజ సంస్థలు తెలంగాణ వైపు చూస్తున్నాయి. పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్రం అత్యంత అనుకూల వాతావరణం కలిగి ఉంది. ప్రగతిశీల విధానాలు, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, స్థిరమైన ప్రభుత్వం, సమర్థవంతమైన నాయకత్వం తెలంగాణలో అందుబాటులో ఉన్నాయి, అని తెలిపారు. అదేవిధంగా, ఇండస్ట్రియల్ ఇన్నోవేషన్, సస్టెయినబిలిటీ, మాన్యుఫాక్చరింగ్, మైనింగ్ రంగాల్లో డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ కోసం తెలంగాణతో కలిసి పని చేయాలని ఆయన 'ఒరికా' సంస్థ ప్రతినిధులను ఆహ్వానించారు. ఈ సందర్భంగా 'ఒరికా' సంస్థ సీఈఓ సంజీవ్ గాంధీ మాట్లాడుతూ... పరిశ్రమల ఏర్పాటుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చొరవ, అమలు చేస్తున్న ప్రోత్సాహకర విధానాలు అభినందనీయం. ప్రస్తుతం హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ (జిసిసి) లో డిజిటల్ ఇంజనీరింగ్, ఆటోమేషన్, అడ్వాన్స్‌డ్ అనలిటిక్స్ రంగాల్లో 600 మంది నిపుణులకు ఉపాధి కల్పించాం. ఈ సంఖ్యను రాబోయే రోజుల్లో మరింత పెంచుతాము, అని తెలిపారు. అదనంగా, తెలంగాణలో కార్యకలాపాల విస్తరణ, మరియు వివిధ రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వామ్యం కోసం ముందుకు రావాలని ఆసక్తి వ్యక్తం చేశారు. 'ఆస్ బయోటెక్ 2025 ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్'లో కీలకోపన్యాసం చేసేందుకు ఆస్ట్రేలియాలో ఉన్న మంత్రి శ్రీధర్ బాబును కంపెనీ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు.

# విలువలతో కూడిన విద్యను అందించాలి

- **మానసిక, శారీరక వికాసానికి బలమైన వేదికలు కావాలి**
- **జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో అక్టోబర్ 22, డిడి9 వార్త**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ బుధవారం బాబు క్యాంపు ప్రాంతంలో ఉన్న పీఎం శ్రీ ప్రభుత్వ హై స్కూల్, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవిత కేంద్రాన్ని సందర్శించి పలు అంశాలను సమీక్షించారు. ప్రభుత్వ హై స్కూల్‌ను ఆకస్మికంగా సందర్శించి, తరగతులను పరిశీలించారు. విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల బోధనా విధానాలు, పాఠశాలలో లభ్యమవుతున్న సౌకర్యాలు, డిజిటల్ క్లాస్ రూమ్‌ల వినియోగం, స్మార్ట్ బోర్డుల ద్వారా పాఠ్యాంశ బోధన విధానాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి నేర్చుకుంటున్న విషయాలు, తమ భవిష్యత్తు లక్ష్యాల గురించి తెలుసుకున్నారు. పదవ తరగతి గదిలోకి వెళ్లి ఆ సమయంలో ఉపాధ్యాయులు పాఠాలు చెప్పే విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ టీవీలను ఉపయోగిస్తున్నారా వీటి ద్వారా పాఠ్యాంశాలు బోధిస్తున్న తీరు ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఖాన్ అకాడమీలో విద్యార్థులను రిజిస్టర్ చేశారని ప్రధానోపాధ్యాయులు అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ పీఎం శ్రీ పథకం కింద ప్రతి పాఠశాలను ఉత్తమ ప్రమాణాలతో అభివృద్ధి చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని, ఈ పాఠశాలలు భవిష్యత్తులో దేశానికి మార్గదర్శకులుగా నిలిచే విద్యార్థులను తయారు చేయాలి అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, సృజనాత్మకతను పెంపొందించేలా బోధన విధానాలను అవలంబించాలి, అని సూచించారు. అలాగే పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, మైక్రో లెర్నింగ్ కార్యక్రమాలు, సైన్స్ ప్రాజెక్టులు, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా విద్యార్థుల ప్రతిభను వెలికితీయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. పాఠశాలల్లో పోషకాహార మెనూ, మిడ్‌డే మీల్ నాణ్యత, పిల్లల ఆరోగ్య రికార్డులు కూడా పరిశీలించారు. అనంతరం కలెక్టర్ బాబు క్యాంపులోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. అక్కడ విద్యార్థులతో మాట్లాడి వారి చదువు, ఆటలు, శ్రద్ధల గురించి తెలుసుకున్నారు. చిన్న పిల్లలలో పాఠశాలపై ఆసక్తి పెంచేలా ఉపాధ్యాయులు సృజనాత్మక పద్ధతులు ఉపయోగించాలని సూచించారు. ప్రాథమిక స్థాయి విద్యనే పిల్లల భవిష్యత్తుకు పునాది అన్నారు. అందుకే ఈ దశలో విలువాధారిత విద్య అత్యంత ముఖ్యం అని ఆయన తెలిపారు. అనంతరం భవిత కేంద్రంను సందర్శించి, అక్కడ జరుగుతున్న పిల్లల సంపూర్ణ అభివృద్ధి కార్యక్రమాలు, తల్లిదండ్రుల అవగాహన సమావేశాలు, శిశు సంరక్షణ పథకాలు గురించి వివరాలు తెలుసుకున్నారు. చిన్నారుల ఆరోగ్య పరీక్షలు, బరువు కొలతలు, పోషకాహార పంపిణీ తదితర అంశాలను సమీక్షించారు. భవిత కేంద్రం ద్వారా తల్లిశిశు ఆరోగ్య పరిరక్షణ, పిల్లలలో మానసిక, శారీరక వికాసం సాధించడానికి ప్రభుత్వ పథకాలు సమర్థంగా



అమలు కావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట ప్రధానోపాధ్యాయురాలు నీరజ, బోధన బోధనేతర సిబ్బంది విద్యార్థులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కొమరం భీమ్ స్ఫూర్తితో ఆదివాసీలు ఉద్యమించాలి జేఏసీ నాయకులు

- **నవంబర్ 3న ఏటూరునాగారం ఐటీడీఏ ముట్టడికి పిలుపు**
- **లంబాడీల తొలగింపు పోరాటం ఆగదని హెచ్చరిక**

**దుమ్ముగూడెం అక్టోబర్ 22 డిడి9 వార్త**

గిరిజనుల ఆరాధ్యదైవం, అలుపెరుగని పోరాట యోధుడు కొమరం భీమ్ స్ఫూర్తితో ఆదివాసీ జాతి ఐక్యంగా పోరాటానికి సిద్ధం కావాలని జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. చట్టబద్ధత లేని లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించే వరకు పోరాటం ఆగదని వారు హెచ్చరించారు. బుధవారం న దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం లోని ప్రధాన సెంటర్‌లో ఏఎస్పీ జిల్లా జాయింట్ సెక్రెటరీ సోందె మల్లుదొర ఆధ్వర్యంలో కొమరం భీమ్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు కొమరం దామోదర రావు, సరియం కోటేశ్వరరావు పాల్గొని కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, కొబ్బరికాయ కొట్టి నివాళులర్పించారు.

**ఉద్యమించాలని పిలుపు**

అనంతరం వారు మాట్లాడుతూ... కొమరం భీమ్ ఆశయాలను స్మరించుకున్నారు. ఆదివాసీ అడవి బిడ్డలు ఎవరికీ బానిసత్వంగా బతకకూడదని, భీమ్ దాదా ఆచరణాలు, ఆశయం మేరకు ఆదివాసులకు జరుగుతున్న అన్యాయాలను ఎదిరించాలని ఉద్ఘాటించారు. ఆయన స్ఫూర్తితోనే ఆదివాసీలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

**ఐటీడీఏ ముట్టడికి సన్నాహాలు**

అదేవిధంగా, నవంబర్ 3న ఏటూరునాగారం ఐటీడీఏ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జేఏసీ నాయకులు కోరారు. ఆ రోజున కొమరం భీమ్ వారసులు కదం తొక్కి కదలాలని పిలుపునిచ్చారు. లంబాడీలపై చేస్తున్న ఉద్యమాన్ని ఆపేదే లేదని, ఒక ధర్మయుద్ధం కార్యక్రమంతోటే సరిపోదని, విడతలవారీగా షెడ్యూలు ప్రాంతంలో ఉన్నటువంటి ఐఏఎస్ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఆదివాసీ జాతికి న్యాయం జరిగే వరకు, లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కుర్సం సీతయ్య, ఉబ్బ వేణు, సోందె రాము, సోయం గణేష్, అపక వెంకటేష్, కోడెమి కాంతమ్మ, సీతమ్మ, కంగాల రాంబాబు పాల్గొన్నారు.

# కొమరం భీమ్ జయంతి ఘనంగా నిర్వహణ

- **'జల్, జంగిల్, జమీన్' నినాదం స్ఫూర్తిదాయకం.**

**అశ్వాపురం , అక్టోబర్ 22 (డిడి 9 వార్త ):**

ఆదివాసీల హక్కుల కోసం నిజాం నిరంకుశత్వాన్ని ధిక్కరించి పోరాడిన గోండు బొబ్బిలి, ఆదివాసి ముద్దు బిడ్డ కొమరం భీమ్ గారి జయంతి వేడుకలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండలం, కొమరం భీమ్ భవనంలో ఘనంగా నిర్వహించారు. జాతీయ ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఆదివాసీల హక్కుల పరిరక్షణకు, వారి అస్తిత్వం, ఆత్మగౌరవ పోరాటాలకు నిరంతరం స్ఫూర్తినిచ్చిన 'జల్, జంగిల్, జమీన్' (నీరు, అడవి, భూమి) అనే నినాదంతో ఆయన చేసిన అలుపెరగని పోరాటం, వీరమరణం నేటి తరాలకు ఆదర్శప్రాయమని ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు. ఆయన వీరత్వం ప్రస్తుత ఆదివాసీ బావితరాలకు స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు. కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాతీయ ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం తరపున ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కల్లూరి నరసింహ రావు, బొర్రా శ్రీను, కారం జంపయ్యతో పాటు సంఘం సభ్యులు మరియు స్థానిక ఆదివాసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాలు

- **సిపిఐ పార్టీ శతవసంతాల ముగింపు ఉత్సవాలను జయప్రదం చేద్దాం.**
- **సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భద్రాచలం డివిజన్ కార్యదర్శి కల్లూరి వెంకటేశ్వరరావు**

**చర్ల, అక్టోబర్ 22 (డిడి 9 వార్త)**

చర్ల లోని స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో మండల కార్యదర్శి నూప పోతయ్య అధ్యక్షతన మండల సమావేశం నిర్వహించారు ఈ సమావేశ ముఖ్య ఉద్దేశాన్ని ఆయన తెలియజేస్తూ డిసెంబర్ 26న ఖమ్మం లో జరగనున్న పార్టీ వందేళ్ళ ఉత్సవాలకు సభ్యులు ప్రజలు వేల సంఖ్యలో ప్రతి మండలం పట్టణం గ్రామం నుంచి తరలి వెళ్లేందుకు జన సమీకరణ, వాహనాల సమీకరణ పైన నాయకత్వం దృష్టిసారించాలని ఐదు లక్షల మందితో జరిగే భారీ బహిరంగ సభకు భారతదేశం నలుమూలల నుండే కాకుండా, నలభై దేశాల నుండి కూడా ప్రతినిధులు హాజరవుతున్నారని ఆయన తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వందేళ్ల చరిత్ర లో నిలిచి ఉత్తేజంగా నిలుస్తుందని అన్నారు. ఈ బహిరంగ సభకు చర్ల మండలం నుంచి భారీగా ఖమ్మం తరలి రావాలని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీకి భారతదేశ రాజకీయాలలో ఒక ప్రత్యేక స్థానం ఉందని అధికారం కాకుండా ప్రజా సమస్యల పరిష్కారం, హక్కులు, సంక్షేమం సాధనే ధ్యేయంగా పనిచేసిన ఏకైక పార్టీ ఒక్క భారత కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని అన్నారు. సుదీర్ఘ ఉద్యమ చరిత్ర కలిగి అనేక పోరాట విజయాలను అందించిన సిపిఐ పార్టీ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభ ఖమ్మంలో జరగనున్న నేపథ్యంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ చరిత్రను ఇంటికి తెలియజేయాలని నేటి తరానికి ఉద్యమ చరిత్రను అందించడంతోపాటు ఈ ఉద్యమంలో భాగంగా చేయడమే ఈ శతాబ్ది ఉత్సవాల ముగింపు లక్ష్యమన్నారు. అఖిల భారత స్థాయి సిపిఐ వందేళ్ళ ముగింపు ఉత్సవాలు మన ఉమ్మడి ఖమ్మం జిల్లా లో డిసెంబర్ 26న జరగటం మన అదృష్టం అన్నారు ఇప్పటినుంచే గ్రామాల్లో ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రతి ఒక్కరిని ఈ సభకు వచ్చే విధంగా ఉత్తేజపరచాలన్నారు పార్టీ వందేళ్ళ పండుగను ప్రతి ఇంటి పండుగగా భావించి గ్రామాల్లో వాల్ రైటింగ్ ఇంటింటి ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడ్డగర్ల తాతాజీ, మండల సహాయ కార్యదర్శులు కోటి ముత్యాలరావు, చల్లా లక్ష్మీనారాయణ, ఎక్స్ ఎంపీటీసీ లు పొలవంచ రామారావు, పోడియం ఆదిలక్ష్మి, జిల్లా సమితి సభ్యురాలు కనితి మంగమ్మ, కాకర్ల ఆసూర్య, కోడి రెక్కల రాజారావు, ఎస్కే జాకీర్ హుస్సేన్, కట్ల నాగేశ్వరరావు, కోట శంకరం, కారం వెంకటేశ్వరరావు, కల్లూరి సీతారాములు, రవ్వ ఉంగయ్య, సోడి కన్నయ్య, సప్కా ఎర్రయ్య, గణపతి తదితరులు పాల్గొన్నారు.











# సదా మీ సేవలో.. మీ ఎమ్మెల్యే

- **చర్ల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన స్థానిక ఎమ్మెల్యే: తెల్లం**
- **నూతనంగా ప్రారంభించిన దంత వైద్య సేవలు వినియోగించుకోవాలని పిలుపు**

**చర్ల, అక్టోబర్ 22( డిడి 9 వార్త )**

చర్ల మండలంలో ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం( సిహెచ్ సీ) నందు నూతనంగా ఆపరేషన్లు చేయడం మొదలైన సందర్భంగా ఆసుపత్రిని సందర్శించి అక్కడ ఉన్న పరిస్థితులను స్వయంగా వైద్యులు మరియు రోగులను వివరాలు అడిగి తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక వైద్యుడిగా మొదలైన ప్రస్థానం ఎంతో మందికి వైద్య సేవలు అందించి, వారి ప్రాణాలను కాపాడి, ప్రజలకు ఇంకా ఎంతో సేవ చేయాలనే ఉద్దేశంతో రాజకీయాల్లోకి అడుగుపెట్టి ఎమ్మెల్యేగా గెలిచి ఇటు ఎమ్మెల్యేగా అటు వైద్యుడిగా నియోజకవర్గంలోని గిరిజనులకు మరియు గిరిజనేతరులకు సేవలు అందించడం జరుగుతుంది. ఒకప్పుడు ఆపరేషన్ల కొరకు భద్రాచలం వరకు రావాల్సి వచ్చే పరిస్థితి కానీ ఇప్పుడు మారుమూల గ్రామాలకు సైతం వైద్య సేవలు అందించడం జరుగుతుంది. ప్రజలకు సదా ఈ సేవలు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి చర్ల సీహెచ్ సీ కి నిధులు కేటాయించి వైద్య పరికరాలను, వైద్యులను మరియు సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే గర్భిణీ స్త్రీలకు పెద్ద ఆపరేషన్లు మొదలు పెట్టడం, అవి విజయవంతం అవ్వడం జరిగింది. ఈరోజు ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు స్వయంగా తానే ప్రసూతి ఆపరేషన్ లో పాల్గొనడం జరిగింది. అనంతరం చర్ల సీహెచ్ సీలో నూతనంగా దంత వైద్య సేవలను ఈరోజు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా ప్రారంభించారు. దంత సంబంధిత సమస్యలు ఉంటే తప్పకుండా ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న మారుమూల ప్రాంత ప్రజల కష్టాలను తెలుసుకొని వాటిని తీరుస్తున్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావును మండల ప్రజలు, ప్రముఖులు అభినందించారు. అనంతరం చర్ల మండల సీహెచ్ సీ వైద్యులను ఎమ్మెల్యే శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా విద్యాశాఖాధికారి అకస్మాత్తు తనిఖీ

- **నాగారం, జగన్నాథపురం, కేజీబీవీ పాఠశాలల పరిశీలన**
- **విద్యార్థులతో మాట్లాడి విద్యా పురోగతి పై సమీక్ష**
- **నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని సూచన**
- **ఉపాధ్యాయులకు పాఠ్య ప్రణాళికలు, టీచర్ డైరీలు పద్ధతిగా నిర్వహించాలని ఆదేశాలు**



**వాజేడు, అక్టోబర్ 22 (DD9 వార్త):**

ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఏ. సిద్ధార్థరెడ్డి బుధవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు పాఠశాలలో తరగతి గదులు, బోధనా పద్ధతులు, విద్యార్థుల విద్యా పురోగతిని సమీక్షించి, విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి సబ్జెక్ట్ వారీగా ప్రశ్నలు అడిగి వారి నేర్చుకునే స్థాయిని పరిశీలించారు. విద్యార్థులకు ప్రోత్సాహకరమైన సూచనలు, సలహాలు అందించారు. తదనంతరం జిల్లా విద్యాధికారి ఎం.పి.పి.ఎస్ నాగారం, యం.పి.యూ.పి.ఎస్ జగన్నాథపురం, కేజీబీవీ వాజేడు పాఠశాలలను సందర్శించి, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించే చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఉపాధ్యాయులు తమ టీచర్ డైరీలు, పాఠ్య ప్రణాళికలు పద్ధతిగా నిర్వహించి వాటిని అమలు చేయాలని, ప్రాథమిక పాఠశాలలలో అభ్యసన సామాగ్రిని సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన సందర్భంగా, విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణంలో రుచికరమైన భోజనం అందించాలంటూ సూచనలు చేశారు. అనంతరం మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులందరూ సమయసారిణి పాటిస్తూ క్రమం తప్పకుండా ఎఫ్.ఆర్.ఎస్ లో హాజరు నమోదు చేయాలని ఆయన సూచించారు. ములుగు జిల్లాలో ఎఫ్.ఆర్.ఎస్ నమోదు విషయంలో వాజేడు మండలం 100% హాజరుతో ముందంజలో ఉందని ఆయన అభినందించారు. అలాగే, బడికి రాని పిల్లల జాబితాను తయారు చేసి, వారిని బడిలో చేర్పి పై తరగతుల విద్యను కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉల్లాస్ సమన్వయకులు పీర్ల కృష్ణబాబు, మండల విద్యాధికారి టి.వెంకటేశ్వర రావు, స్కూల్ కాంప్లెక్సు ప్రధానోపాధ్యాయులు ఆనంద రావు గారు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.





# ఘనంగా "కొమరం భీమ్" 125వ జయంతి ఉత్సవ వేడుక

**అక్టోబర్ 22 డిడి 9 వార్త వెంకటాపురం (నూగురు).**



వెంకటాపురం మండల కేంద్రంలో గల కొమరం భీం విగ్రహం వద్ద ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో.. కొమరం భీమ్ 125వ జయంతి ఉత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.. ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు మాట్లాడుతూ... లంబాడాలు మహారాష్ట్రలో బీసీలుగా, ఛత్తీస్గడ్ రాష్ట్రంలో ఎస్సీలుగా, రాజస్థాన్లో ఓసిలుగా ఉంటూ తెలంగాణ రాష్ట్రంలో ఏవిధంగా ఎస్టీలుగా కొనసాగుతారని వారు ప్రశ్నించారు. 1976 సంవత్సరం నుండి లంబాడీలు అక్రమంగా ఎస్టీలుగా కొనసాగడం వల్ల ఆదివాసుల రిజర్వేషన్ విద్య ,ఉద్యోగ ,రాజకీయ సంక్షేమ పథకాలలో మొత్తం లంబాడీలు అక్రమంగా దోచుకుంటున్నారని వారు మండిపడ్డారు. ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నవంబర్ 3న ఏటునాగారం ఐ.టి.డి.ఏ నందు తెలంగాణ రాష్ట్రంలో చట్టబద్ధతలేని లంబాడీలను తొలగించాలని కోరుతూ ఐటిడిఏ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆదివాసి ప్రజలకు యువతి యువకులకు పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం వెంటనే ఎస్టీ జాబితా నుండి లంబాడలను తొలగించే విషయంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాస నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కోర్స నరసింహమూర్తి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం నాగరాజు, తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూనేమ్ రామచంద్ర రావు, గోండ్వాడ సంక్షేమ పరిషత్ రాష్ట్ర నాయకులు పునేమ్ సాయి, చింత సమ్మయ్య, ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్షిక సతీష్, ఆదివాసి మహిళా నాయకులు జజ్జరి నారాయణమ్మ, ఇర్పా లక్ష్మి, ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు పశువుల సూర్యనారాయణ, సిద్ధబోయిన భుజంగారావు.. మరియు ఆదివాసి నాయకులు, ప్రజలు ,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించండి

- ప్రభుత్వమద్దతు ధర పొందండి...
- దళారులకు అమ్మి మోసపోకండి...

**అక్టోబర్ 22 డిడి 9 వార్త వెంకటాపురం (నూగురు).**



ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో రైతులు తమ పండించిన నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని ప్రైమరీ అగ్రికల్చర్ కోపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు చిడం మోహన్ రావు రైతులను కోరారు. బుధవారం వెంకటాపురం, ఆలుబాకా గ్రామాల్లో దాన్యం కొనుగోలు కేంద్రాలను పి.ఏ.పి.ఎస్ ఆధ్వర్యంలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్కువ ధరలకు దళారీలకు అమ్మి నష్టపోకుండా ప్రభుత్వ నిర్దేశిత ధరకు విక్రయించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాల్కు రూ 2389 కామన్ రకాలకు 2369 మద్దతు ధరగా చెల్లించబడుతుందని తెలిపారు. అదనంగా సన్న రకాల ధాన్యానికి క్వింటాల్కు 500 బోనస్ అందజేయడం జరుగుతుందని సొసైటీ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఆర్.వి.వి సత్యనారాయణ తెలిపారు. రైతులు శుభ్రపరచిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చి విక్రయించి ,ప్రభుత్వ మద్దతు ధర ప్రయోజనం పొందాలని మండల వ్యవసాయ అధికారి నవీన్ సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ పల్నాటి ప్రకాష్, ఇన్చార్జులు సుధారాణి, తోట పూర్ణ..గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు..



# శివసుబ్రహ్మణ్య దీక్షతో ప్రారంభమయ్యే బ్రహ్మరథోత్సవాలు

**నిజామాబాద్,అక్టోబర్ 22 (డిడి9 వార్త):**



చౌటుపల్లి శ్రీ ఉమాపార్థివ కోటిలింగేశ్వరస్వామి దేవస్థానంలో కార్తీకమాస బ్రహ్మరథోత్సవాలు శివసుబ్రహ్మణ్య దీక్షతో ఘనంగా ప్రారంభం కానున్నట్లు ఆలయ ధర్మకర్తలు, అర్చకులు భువన గంగాప్రసాద్ దీక్షితులు తెలిపారు వేడుకలకు సకల ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా భక్తుల సందోహం మధ్య విశిష్టంగా జరగనున్నట్లు ఆయన పేర్కొన్నారు

**ఉత్సవాల కార్యక్రమాలు ఇలా ఉన్నాయి:**

అక్టోబర్ 25 శనివారం:
ఉదయం శివసుబ్రహ్మణ్య దీక్ష ప్రారంభం గ్రామదేవతలు పోచమ్మల వారికి సారే సమర్పణ సాయంత్రం గ్రామాలయం నుండి శ్రీ కోటిలింగేశ్వరుడు హంసవాహనంపల్లకి పైన గుట్టపైకి బయలుదేరుట

**అక్టోబర్26, ఆదివారం:**
ధ్వజారోహణ, చండీ రుద్రహోమం, కుంకుమ పూజ, కార్తీక దీపోత్సవం, డోలోత్సవం

**అక్టోబర్ 27, సోమవారం:**
అశ్వవాహనంపై ఎదుర్కోలు, శ్రీ అన్నపూర్ణ కోటి లింగేశ్వరుని కళ్యాణం, నందివాహనంపై బ్రహ్మరథోత్సవం, జాతర కార్యక్రమం

**అక్టోబర్ 28, మంగళవారం:**
త్రిశూలతీర్థం, పూర్ణాహుతి, నాగవెల్లి, పుష్పయాగం, అనంతరం శ్రీ కోటిలింగేశ్వరుడు అశ్వవాహనంపై కోటిలింగాల గుట్ట పైనుండి చౌటుపల్లి గ్రామాలయంకి చేరుట

**అక్టోబర్ 29, బుధవారం:**
శివసుబ్రహ్మణ్య దీక్షావిరమణతో బ్రహ్మరథోత్సవాలు ముగియనున్నాయి. భక్తుల సౌకర్యార్థం నీటి, విద్యుత్, పార్కింగ్, భోజన వసతులు, భక్తపరసేవా మండపాలు వంటి ఏర్పాట్లు విస్తృతంగా చేపడుతున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. కార్తీకమాసం సందర్భంగా కోటిలింగాల గుట్ట పరిసర ప్రాంతం భక్తి భావంతో మార్మోగేలా ఏర్పాట్లు కొనసాగుతున్నాయి.

# ఘనంగా కొమరం భీమ్ జయంతి వేడుకలు

- *తెలంగాణ సాయుధ పోరాటయోధుడు కొమరం భీమ్ 124వ జయంతి వేడుకలు
- ఆదివాసీ పోరాటాల గడ్డ చర్ల అంబేద్కర్ సెంటర్ లో ఘన నివాళి



**చర్ల, అక్టోబర్ 22( డిడి 9 వార్త)**

ఆదివాసీ పోరాటల గడ్డ చర్ల మండల కేంద్రంలో జేఏసీ ఆదివాసి సంఘాల వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో కొమరం భీమ్ 124వ జయంతి వేడుకలు జరుపుకోవడం జరిగింది. భూమి, బుక్తి ఆదివాసీల విముక్తి కోసం ఆదివాసీ గుడిసెల్లో పుట్టిన పోరు బిడ్డ, నిజాం రాజుల నిరంకుశ పాలనను వ్యతిరేకించి జల్ జంగల్ జమీన్ నినాదంతో గిరిజనుల హక్కులకై పోరాటం చేసి ఎందరో వీరులకు స్ఫూర్తినిచ్చిన ఆదివాసీ మన్యం పులి విప్లవ నిప్పు కెరటం కొమరం భీమ్ జయంతి సందర్భంగా సిపిఐ ఎమ్మెల్ న్యూ డెమోక్రసీ పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ముసలి సతీష్ మాట్లాడుతూ గిరిజనుల హక్కుల కోసం ఆయుధం పట్టి జల్, జంగల్,జమీన్( నీరు, అడవి, భూమి) నినాదంతో పోరాటం చేసిన ఆదివాసీ వీరుడు కొమరం భీమ్. భారత రాజ్యాంగం పొందుపరిచిన ఐదవ, ఆరవ షెడ్యూల్లో రిజర్వేషన్లు, 1/ 70 చట్టం, పెసా(PESA) చట్టాలను తుంగలో తొక్కటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, పాలకవర్గాలు కుట్రలు చేస్తున్నాయని ఆయన అన్నారు. కొమరం భీం స్ఫూర్తిని పునికి పుచ్చుకొని ఆదివాసి సంఘాల నాయకులు ఆయన ఆశయాలపై మునుముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ ఆదివాసి సంఘాల నాయకులు, వామపక్ష పార్టీల నాయకులు, ఆదివాసి ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో భాగంగా... వైద్య శిబిరాలు..

**అక్టోబర్ 22 డిడి 9 వార్త వెంకటాపురం (నూగురు).**

వెంకటాపురం మండల కేంద్రంలోగల మరికల సబ్ సెంటర్, కొత్తూరు, రామునుజాపురం గ్రామాలలో జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో భాగంగా.. మాత శిశు సంరక్షణ వైద్య అధికారి భాస్కర్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో వైద్యాధికారి మాట్లాడుతూ.. చంటి పిల్లల తల్లులకు తప్పనిసరిగా వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని తెలిపారు. గర్భవతులకు, బాలింతలకు పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులను అందజేయడం జరిగింది. అదేవిధంగా రక్తపోటు, మధుమేహం వ్యాధిగ్రస్తులను పరిశీలించి వారికి అవసరమైన నెలవారి మందులను అందజేయడం జరిగినది. ఈ వైద్య శిబిరాలలో మొత్తం 42 మందికి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి భాస్కర్ తో పాటు, హెచ్ ఇఓ కోటిరెడ్డి, స్టాఫ్ నర్స్ స్వప్న, ఏఎన్ఎం ఆది లక్ష్మి, మరియు ఆశా కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది..



# జల్ జంగల్ జమీన్' పోరాట స్ఫూర్తితో ఉద్యమించండి

- **కొమురం భీం 124వ జయంతి ఘనంగా నిర్వహించారు.**
- **కొమురం భీం ఆశయాల సాధనకు ఉద్యమాన్ని ఉధృతం చేయాలి:**

**భద్రాచలం అక్టోబర్ 22 డిడి9 వార్త**

ప్రముఖ గోండు వీరుడు, ఆదివాసి హక్కుల పోరాట యోధుడు కొమురం భీం 124వ జయంతి సందర్భంగా భద్రాచలంలో ఆదివాసి సంఘాల నాయకులు ఆయన పోరాట స్ఫూర్తిని గుర్తుచేసుకున్నారు. భద్రాచలం పట్టణంలోని జూనియర్ కాలేజీ గ్రౌండ్ పక్కన ఉన్న కొమురం భీం విగ్రహానికి తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం, బాస్ కమిటీ నాయకులు బుధవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం భద్రాచలం పట్టణ అధ్యక్షుడు సోయం జోగారావు అధ్యక్షతన జరిగిన సభలో నాయకులు మాట్లాడుతూ, భీం ఆశయాలను కొనసాగించాలని, భవిష్యత్తులో ఆదివాసి హక్కుల సాధనకు ఆయన పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

**జల్ జంగల్ జమీన్' నినాదం**

తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య, బాస్ కమిటీ నాయకులు పూనెం కృష్ణ దొరలు ఈ సందర్భంగా మాట్లాడుతూ...

1901, అక్టోబర్ 22న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జోడేఘాట్ ప్రాంతంలో జన్మించిన గోండు తెగకు చెందిన కొమురం భీం, 'జల్ జంగల్ జమీన్' నినాదంతో ఆదివాసీల హక్కుల కోసం పోరాడారని గుర్తుచేశారు.

1930ల కాలంలో నిజాం పాలనలోని భూస్వాములు, బ్రిటిష్ పాలనపై అటవీ హక్కులు, భూమి హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన ధీరుడు కొమురం భీం అని కొనియాడారు.

1940లో జోడేఘాట్ ప్రాంతంలో ఆయనను బ్రిటిష్ ప్రభుత్వం దారుణంగా కాల్చి చంపినప్పటికీ, ఆయన స్ఫూర్తితో అనేక హక్కులు సాధించడం జరిగిందని అన్నారు.

**ప్రభుత్వాలకు హెచ్చరిక, డిమాండ్లు**

ప్రస్తుత పాలక ప్రభుత్వాలు ఆదివాసి హక్కులను, చట్టాలను కాలరాస్తున్నాయని నాయకులు తీవ్రంగా హెచ్చరించారు.

ఆదివాసి హక్కుల చట్టాల జోలికొస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

జీవో నెంబర్ 3 ని పునరుద్ధరణ చేసి చట్ట రూపకల్పన చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

అటవీ హక్కుల గుర్తింపు చట్టం 2006 ప్రకారం తరతరాలుగా సాగుచేసుకుంటున్న భూములకు వెంటనే హక్కు పత్రాలు ఇవ్వాలని, విద్యుత్, సోలార్ సౌకర్యం కల్పించి ఆదివాసి రైతులను



ఆదుకోవాలని కోరారు.

ఆదివాసుల పైన ఫారెస్ట్ అధికారులు చేస్తున్న దాడులను ఆపాలని డిమాండ్ చేశారు.

ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న బ్యాక్లాగ్ పోస్టులు అన్నింటినీ ఆదివాసీలతోనే నింపాలని, ఏజెన్సీ స్పెషల్ డీఎస్సీ నిర్వహించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. లేదంటే రానున్న కాలంలో ఆదివాసీలందరినీ ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళనలు, పోరాటాలు చేపడతామని నేతలు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం భద్రాచలం పట్టణ కార్యదర్శి కుంజా శ్రీను, ఆదివాసి నాయకులు తెల్లం నరేష్, కుంజా విజయ, సోడి పృధ్వి, గణేష్, నవీన్, శ్రీను ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# విత్తన లోపంతో దిగుబడి రాక నష్టపోతున్న రైతులు

- **పంటలను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు, ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ హెడ్ డాక్టర్ రాజ్ కుమార్.**

**అక్టోబర్ 22 డిడి 9 వార్త వెంకటాపురం (నూగురు).**

వెంకటాపురం మండల కేంద్రంలో గల కొంతమంది రైతులు సాగు చేసినటువంటి MTU 1001 రకం గల వరి విత్తనాలతో దిగుబడి కోల్పోయామని రైతుల ఫిర్యాదులతో.. ఈరోజు మండల వ్యవసాయ అధికారి నవీన్ మరియు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం వరంగల్ శాస్త్రవేత్తలు కలిసి వెంకటాపురం మండలం బెస్తగూడెం, నూగురు గ్రామంలో వరి పంట పొలాలను పరిశీలించడం జరిగింది... ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు రైతులు దగ్గర నుండి వారు వాడిన ఎరువులు, పురుగుమందులు, మొదలైన పూర్తి వివరాలను తెలుసుకోవడం జరిగింది. దీనిపై అధ్యయనం చేసి విత్తన లోపంపై సమగ్రమైన నివేదికను త్వరలోనే అందిస్తామని శాస్త్రవేత్తలు తెలియజేయడం జరిగింది. రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వారు తెలిపారు.. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నవీన్, శాస్త్రవేత్తలు అయిన డాక్టర్ విజయ్ భాస్కర్, ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ అండ్ హెడ్ డాక్టర్ రాజ్ కుమార్, డాక్టర్ సౌందర్య, టి. జి సీడ్స్ ప్రొడక్షన్ మేనేజర్ కుమార స్వామి, ఏఈఓ శ్యాం కుమార్.. స్థానిక రైతులు పాల్గొనడం జరిగింది.

